# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.16-03-2018.**

## <u>రోడ్డు ప్రమాదం కేసులో నిందితునకు జైలు శిక్ష</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో 2009వ సంవత్సరంలో **క్రైం.నెం.549/2009 సెక్షన్ 304-ఎ, 338, 337 ఐ.పి.సి** కేసులో నిందితుడైన కృష్ణాజిల్లా, కంచికచెర్లకు చెందిన గుండుబోయిన వెంకటేశ్వర రెడ్డి(59)కు ఈ రోజు అనగా ది.16.03.2018న ఇంచార్జి నాలుగవ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ జడ్జి గారు నిందితునకు ఒక సంవత్సరం జైలు శిక్ష విధించడం జరిగింది.

వివరాల్లోకి వెళ్ళితే.. పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలోని నిడమానూరు రోడ్డు క్రాసు దగ్గర ది.30.09.2009వ తేది ఉదయం 11.40 గంటకు కొవ్వూరు నుండి విజయవాడకు దుర్గగుడికి ఎపి37డబ్ల్యూ3687 నెంబరు గల ఆటోలో వస్తూండగా విజయవాడ వైపునుండి గన్నవరం వైపు వెళ్ళుతున్న ఎపి11జెడ్1411 నెండరు గల ఆర్టిసీ బస్సు రూట్ నెంబర్ 116 నిడమానూరు రోడ్డు క్రాసుకు వచ్చు సరికి ఎదురుగా వస్తున్న ఆటోను ఆర్టిసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం మరియు అజాగ్రత్తగా నడిపి ఆటోను గ్రుద్దగా ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళలు 1) నమ్మి కృష్ణ వేణి, 2) కార్ని మంగా చనపోగా ఆటో నడుపుతున్న డ్రైవర్ అప్పల రాజుకు, ఆటోలో ప్రయాణిస్తున్న సూర్య వెంకట లక్ష్మి, మధుకు మరియు ప్రసన్న(3సం॥) అను చిన్న పాపకు గాయాలు అయినాయి. అంతట 108 సమాచారం ఇచ్చి విజయవాడ గవర్నమెంట్ హాస్పటల్‌లో జాయిన్ చేసి చికిత్స చేయగా మోదటి మృతురాలి భర్త అయిన నమ్మి వాసు గారు ఇచ్చిన స్టేట్‌మెంట్ మేరకు పటమట పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ రామ్‌కుమార్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన కృష్ణాజిల్లా, కంచికచెర్లకు చెందిన గుండుబోయిన వెంకటేశ్వర రెడ్డి(59)పై కేసు నిరూపించ బడటంతో ఈ కేసులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూషన్ తరుపున శ్రీమతి జె.విజయ లక్ష్మి గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస రావు గారి పరివేక్షణలో, 15 మంది సాక్షులను విచారించి ముద్దాయిపై నేరం ఋజువైనందున, ఇంచార్జి నాలుగవ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ జడ్జి శ్రీమతి యు.ఇందిరా ప్రియదర్శని గారు ఈ రోజు అనగా ది.16.03.2018న నిందితునకు ఒక సంవత్సరం జైలు శిక్ష విధించడం జరిగింది.

---xx---